**TELUGU DAILY**

# Andhra Jyothi

http://www.webmilap.com/index.php?edn=&date=2018-10-10&edid=HINDIMIL_HIN&pn=2 [Copyright Notice] **Hyderabad** [Date]



కుక్‌ఫెస్ట్‌లో పాల్గొన్న సీనియర్ సిటిజన్లు

# అన్‌ముక్త్ ఫెస్ట్‌లో రెస్టారెంట్ కిచెన్ అనుభవాలు

## ఆస్వాదించిన సీనియర్ సిటిజన్లు

తమకు నచ్చిన అంశాలను చేయడం ద్వారా జీవితాన్ని వేడుక చేసుకోవాలని ఆరాటపడే సీనియర్ సిటిజన్ల కోసం అన్‌ముక్త్ నాలెడ్జ్ సిరీస్‌లో భాగంగా వెస్టిన్ హైదరాబాద్‌లో కుక్ ఫెస్ట్ నిర్వహించారు. బుధవారం ఉదయం హోటల్‌లో జరిగిన ఈ ఫెస్ట్‌లో 21 మంది సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. హోటల్ చెఫ్ మహేష్ పడాల నేతృత్వంలోని చెఫ్‌ల బృందం సహకారంతో విభిన్నమైన



వంటకాలను తయారుచేశారు. ఈ సందర్భంగా వెస్టిన్ జీఎం రోహిత్ ధార్ మాట్లాడుతూ అందరిలోనూ ఓ కుక్ దాగి ఉంటాడని, కొంత మంది తమలోని టాలెంట్‌ను ముందుగానే గుర్తిస్తే, మరికొంతమంది అవకాశమొచ్చినప్పుడు ప్రదర్శిస్తారన్నారు. నేడు సీనియర్ సిటిజన్లకు తమలోని టాలెంట్‌ను ప్రదర్శించుకునే అవకాశం వచ్చిందన్నారు. కేడబ్ల్యూ కాన్ఫరెన్సెస్ ఎండీ మోనిమితా సర్కార్ మాట్లాడుతూ హైటెక్స్‌లో డిసెంబర్ 15-16 తేదీల్లో అన్‌ముక్త్ ఫెస్టివల్ నిర్వహించబోతున్నామన్నారు.

**-ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ**